# స్వయంకృతం

## సోమంచి రామం

"అయితే యింతకూ యిప్పుడు నువ్వ నేదేమిట్రా? - యిప్పట్లో పెళ్ళి చేసుకోనంటావు. అంతేగా?" - అంటూ నిలదీసి అడిగాడు నాయుడు తన చిన్ననాటి మిత్రుడు చంద్రాన్ని. చంద్రం, నాయుడు అయిదో క్లాసునుంచీ ఒకే ఊళ్ళో చదువుకున్నారు. అసలు వాళ్ళిద్దరే కాదు - వాళ్ళతోపాటు మరో యిద్దరు సత్యం, గోపాలం కూడ వీళ్ళతోనే కలిసి చదువుకున్నారు. వీళ్ళు నలుగురూ ఒక జట్టు. చిన్నప్పటి నుంచీ వాళ్ళందరి ఉద్దేశ్యం తలో రకంగా ఉండేది. నాయుడుకు చదువంటే ఎంతో భయం! చంద్రానికి చదువంటే చాలా ఈజీ! అంటే ఎంతో తేలిగ్గా పాసయ్యేవాడు! ఇక సత్యానికి చదువంటే తగని చిరాకు! గోపాలానికి చదువుమీద ఏలాటి అభిప్రాయం అప్పట్లో ఉండేది కాదు. ఇక స్కూలుకు వెళ్ళినప్పటినుంచీ చంద్రానికి ఆడపిల్లను పరీక్షగా చూడమన్నా, వాళ్ళలా నడక practice చేయడమన్నా, ఆడవేషాలు వేయడమన్నా సరదాగా ఉండేది! నాయుడికి ఆడదంటే - అంటే ఆడదంటే పొడగిట్టేదికాదు - ఆడపిల్ల పొరపాటున ఎదురైతే ఆమడ దూరం తప్పుకు పారిపోవాలన్నట్లుగ రోడ్డుకు ఒకప్రక్కగా దూరంగా పోయేవాడు ఇక సత్యానికి ఆడపిల్లలను యేడిపించటమన్నా, వాళ్ళను పేర్లుపెట్టి ఎక్కువాళ్ళను నవ్వించడమన్నా మహాయిష్టం! గోపాలం ఈ ఆడపిల్లల విషయంలోనూ ముభావమే. ఇలాటి భావాలు కల యీ కుర్రాళ్ళు పెద్దయి జీవితరంగంలోకి ప్రవేశిస్తే యెలా ఉంటారో చూడాలని తాపత్రయం పడేవారు వాళ్ళ తల్లిదండ్రులు! స్కూలు చదువు ముగించి కాలేజీ చదువుల్లో పడ్డారు! - అయినా మనస్తత్వాలు మారలేదు. చంద్రానికి నాటకాలపిచ్చి. ఆడవేషాలపిచ్చి- చదువుకుంటు ఉండింది సత్యానికి చదువబ్బటంలేదు నాయుడు భయంచేత గాబోలు కష్టపడి చదివేవాడు. గోపాలం సాదాగా చదివి పాసయ్యాడు. నాయుడు మంచి మార్కులతో పాసయ్యాడు. సత్యం పరీక్ష డింకీలు కొట్టింది. చంద్రం ఒకటిరెండు సెప్టెంబరులు చూశాడు. నాయుడు ఆర్థికావసరాలదృష్ట్యా పై చదువుకు స్వస్తిచెప్పి ఉద్యోగంలో చేరిపోయాడు. ఉద్యోగంలో చేరిన వేళావిశేషమో లేక మరి ఆ కళ్యాణ ఘడియ ముంచుకు వచ్చిందో చెప్పలేముగాని- ఉద్యోగం దొరగ్గానే నాయుడు సలక్షణంగా పెళ్ళిచేసుకున్నాడు. ఇప్పుడు ఆడదంటే భయంగాని, సిగ్గుగాని పడటంలేదు. ఇక పోతే సత్యం ఎట్టకేలకు డిగ్రీ పూర్తిచేసి కంట్రాక్టుల్లోకి దిగాడు గోపాలం చదువుకి స్వస్తిచెప్పి వ్యవసాయం చేసుకుంటున్నాడు హాయిగా - ఇక చంద్రం అలా అలా ట్రైనింగ్ పూర్తిచేసి బడి పంతులయ్యాడు. పట్నాల్లో ఉద్యోగంచేస్తున్న నాయుడికి పల్లెటూరు చూడాలని- అందులోనూ చిన్ననాటి మిత్రుడ్ని చూడాలని తలంపు కలిగి ఓ ట్రిప్పు వచ్చాడు చంద్రం దగ్గరకు! వచ్చిం దగ్గరనుంచి చంద్రాన్నెలాగైనా ఒప్పించి పెళ్ళిచేయాలని తాపత్రయం! ఎంత ప్రయత్నించినా లాభంలేక యిక



విసుగెత్తి అలా అడిగాడు.

"ఏరా! నాయుడూ నా సంగతి తెలిసివుండికూడా మళ్లీనన్నిలా ప్రశ్నిస్తా వేరా!" అన్నాడు చంద్రం.

"అదికాదురా ఏవయసు కాముచ్చట బ్రహ్మచారి ముదిరినా- సామెత నీకు తెలియనిదికాదు. అయినా పెళ్ళిచేసుకోకుండా ఇలా ఎంతకాలం యిలా ఒంటరిజీవితం గడుపుతావురా?"

"నా తుంటరితనంతగ్గేవరకూ ఈ ఒంటరిజీవితం గడపాల్సిందేరా!" అన్నాడు నవ్వుతూ చంద్రం.

నాయుడు చంద్రం కలసి కాలేజీలో ఇంటర్ చదివే రోజుల్లో చంద్రం ఓ అమ్మాయి చేతిలో దగా పడ్డాడు. ప్రేమ వ్యవహారంలో అదీ చంద్రం బాధ.

"చాల్లేరా! మాట్లాడితే అదొకటి నేర్చావు! ఎప్పుడో యాభైకో యింటరు చదివే రోజుల్లో ఏవో కొంటెపనులు చేశాట్ట! అందుకని యిక జీవిత మంతా యిలాగే వృధాగా! అయినా ఎంతమంది తమ జీవితాల్లో తప్పు చేయడంలేదూ! ఎంతమంది పరిద్దుపపోడం లేదూ! "అంటూ కొంచెం తీవ్రం గానే అన్నాడు నాయుడు!

"నాయుడూ! నువ్వు వెయ్యి చెప్పు! లక్షచెప్పు! ఆరోజునుంచి నాకు స్త్రీ అంటే ఎందుకో అసహ్యం కలిగింది! ఏ ఆడదాన్ని చూచినా అసలు - "అని ఏమో చెప్పబోయాడు.

'నేననేది అదే! ఎంతమందినో చూస్తూ కూర్చో వద్దంటున్నాను. లక్షణంగా ఓ అమ్మాయిని చూసి పెళ్లాడి హాయిగా సంసారజీవితం' అని - తన సంసార సౌఖ్యాన్నూహించుకుంటూ చెప్పాడు నాయుడు.

"ఆ ... చేసుకొన్నవాళు మీరంతా అనుభ విస్తున్నారు సంసార సౌఖ్యం! ఇక నేననుభ వించాలి! వగవాడికైనా వద్దుబాబూ! ఆ సంసార లంపటం" అంటూ తీర్మానించాడు చంద్రం!

"ఏమోరా! నీ వితండవాదం నాకేం నచ్చ లేదు ... జీవితంలో యెక్కడేనా మనకు సౌఖ్యం అంటూ ఉందీ అంటే అది గృహస్థాశ్రమంలోనే అని నేను అనుభవంమీద గ్రహించాను. పగలల్లా ఆఫీసుల్లో ఆ పాడు కాగితాలతో, ఆ పిలిరంగు నిరాతో నానా అవస్థలుపడి సాయంత్రం ఇంటికి చేరేసరికి, చిరునవ్వులు చిందే మోముతో ఆహ్వా నిస్తూ కాఫీ చేతి కందించే భార్య ఇంట్లో ఉంటే -"

ఉపటపా చప్పట్లుకొట్టేశాడు చంద్రం, నాయుడి నోటికి తాళం పడింది.

"ఏరా! - నాయుడూ! నా నాటకాల పిచ్చి నీకు పట్టుకుందా? ఏ నాటకంలోదిరా యీ పోర్షను? యింత బాగా బట్టీపట్టేసట్టున్నావు .." అంటూ వ్యంగ్యంగా నవ్వుతూ అన్నాడు చంద్రం.

"నీ తప్పి వేళాకోళంగానే వుంటాయిరా. జాగ్రతగా ఆలోచించు, నేను చెప్పినదాంట్లో నిజం వున్నదో లేదో!" అన్నాడు నాయుడు కొంచెం చిన్న బుచ్చుకుంటూ.

చంద్రానికీసారి ఆవేశమొచ్చింది. వెంటనే లేచాడు. "అవున్రా! నిజంలేకపోలేదు. ఆఫీసు కాగితాలతో కాళ్ళు ఈడుచ్చుంటూ నీరసంగా ఇల్లు చేరేసరికి, "నాన్నా! అన్నయ కొట్టాడు చూడూ" అంటూ ఒకడూ, "అమ్మేం రిబ్బను కొనమంటే కొనలేదు నాన్నా!" అంటూ ఒకతె ఈ లోగా మట్టిలో పొర్లాడుతూ చీమిడి ముక్కుతో నన్ను చూడగానే బావురుమనే చంటి పిల్లవాడు, ఈపూటకు నేను లేవలేనుకాని కాస్త వుడకేసి పిల్లల కింత పెట్టి మీరింత తినండి" అంటూ తలకు వాసెన కట్టుకుని మంచంమీద పడున్న అనారోగ్యపు అర్ధాంగి.. ఇంకా ముసలి తండ్రి.. పెళ్ళికెదుకొచ్చిన చెల్లెళ్ళు.. చదవాల్సిన తమ్ముళ్ళు.. యింకా..." ఆవేశంలో చెప్పుకుపోతున్నాడు చంద్రం. నాయుడు ఖంగుతిన్నాడు. అసలు చంద్రం తర హాయే అంత! అంతలో సీరియస్ అయిపోయి మాట్లాడుతాడు - యాక్ట్ చేస్తున్నట్టే యాక్చ్యువల్‌గా మాట్లాడుతాడు.

"బాబ్బాబు! ఆపుచెయ్యిరా! నీకు పుణ్య ముంటుంది" అంటూ ప్రధేయపడ్డాడు నాయుడు.

"అదికాదురా! నా మాటల్లో నిజం ఉందో లేదో ఆలోచించు!" అంటూ ఎత్తి పొడిచాడు నవ్వుతూ చంద్రం!

"సర్లేరా! ఇక ఆ సంగతి వదిలేయ్! నీకీ పల్లె టూళ్ళో యెలా కాలక్షేపమవుతోందిరా!" అంటూ టాపిక్ మార్చేశాడు నాయుడు యిక లాభంలేదని.

"ఆఁ! అలాంటి సందేహాలడుగు! సమా ధానాలు తెలిసికో కాలక్షేపం కావడానికి, ఉన్న నాల్గుడబ్బులు ఖర్చవడానికి కాఫీహోటళ్ళు లేవు యీ పల్లెటూళ్లో-సినీమాహాలు అసలే లేదు. చెవుల్లో యిల్లు కట్టుకున్నట్టు రొదచేసే మైకులు గాని లౌడ్ స్పీకర్లు కాని లేవు - పరాచకాలాడేందుకు. ఫోజు లిచ్చేందుకు పార్కులు అంతకన్నా లేవు—"

"మరయితే నీలాటి వాడికి చాల యిబ్బందే! "అన్నాడు ఎత్తిపొడుస్తూ నాయుడు!

"అవునురా! మొదట్లో అలానే అనిపించింది.. కాని ... తర్వాత తర్వాత యిక్కడే హాయి ఉందనిపించింది ... సాయంత్రం పూట స్నానం చేసి ఊరిబయటకు పైరుగాలి పీస్తుంటే పైరుపోతే ఎంత బాగుంటుందనుకున్నావు?- అతి ప్రశాంత వాతావరణము - ఏకాంత ప్రదేశము - ఆలోచన లకు ఆలవాలము - అంతరాయము కలిగే అ కాశం ఏ కోశాన ఉండదు-ఆ సాయంసమయాల్లో పడమట అ స్తమిస్తున్న సూర్యుడ్ని. అదేతరుణంలో తూర్పున ఉదయించే చంద్రుడ్ని ఆ చల్లని వెన్నెల వెలుగుల్ని చూస్తుంటే ఎంతటి విస్టేజుడికైనా ఆనందావేశం కలుగకమానదు - అలాంటి ఆనం దాన్ననుభవిస్తూ ఎన్ని గంటలైనా, ఎన్ని రోజులైనా గడిపేయవచ్చును.జీవితంలోయింతకన్నా సౌఖ్యం, ఆనందం యెక్కడ కలుగుతాయి? ఎప్పుడు కలుగుతాయి ...చెప్పరా! చెప్పు" అంటూ చంద్రం తన దినచర్యను పల్లెటూరి శోభను నాయుడు కళ్లకు కట్టినట్లు చూపాడు.

"ఇదంతా బాగానే వుందిరా. కాని వంటచేసు కొని తినాలంటే బాధగా లేదుట్ర నీకు?" అంటూ సందేహాన్ని వెలిబుచ్చాడు నాయుడు.

అప్పటికి చంద్రం వాస్తవిక పరిస్థితుల్లోకి వచ్చాడు. రోజూ తిండికోసం ఆ పల్లేటూళ్లో ఎంత అవస్థ పడుతున్నాడో. పల్లెటూళ్లో తిండికి అవస్థే మిటి అని మీరనుకోవచ్చు. పల్లెటూళ్లో అన్నీ దొరుకుతాయని మనం అనుకోరాదు. పట్నాల్లో అయితే సొమ్ము పారేస్తే సమస్తం దొరుకుతాయి. పట్నాల్లో వాళ్ళకు సొమ్ముండదు. సౌకర్యా లుంటాయి. పల్లెటూళ్ళ సొమ్ముంటుంది. సౌకర్యా లుండవు. చెప్తే నమ్మరుకాని చంద్రానికి అన్నం వండు కునేందుకు బొగ్గులబస్తాపట్నం నుండి రావ ల్సిందే. ఏ పూట బొగ్గులు లేకపోతే ఆ పూట వంట ఖాళీ పొయ్యిమీద చేసేంత పెద్దవంటకాదు. ఇలా వ్రాస్తే చాలావుంటుంది. అయినా యీ బాధ భరిస్తున్నాడు చంద్రం. ఎందుకు?

"లేకేం బ్రదర్! ఆ బాధకన్నా నా మానసిక బాధ ఎక్కువ అవడంచేత ఆ బాధ నా కంతగా అగుపించడంలేదు. నువ్వేకాదు నా పెళ్ళి విష



యంలో చాలా మంది ఎక్కువ శ్రద్ధచూపిస్తున్నారు. నన్నుకూడ ప్రోత్సాహకవరుల జాబితాలో వేసి ఊరూరా నా పేరు అందరికీ తెలియజేస్తూనేవున్నారు. నిజమే! నాకూ పెళ్ళిచేసుకొని హాయిగా పెళ్ళాన్ని పీరియడ్‌లో ప్రక్కన కూర్చోబెట్టుకుని పట్నంలో సాయంత్రంపూట జాలీగా పార్కుకో, సినిమాకో, బీచీకో వెళ్ళాలని నాకూ ఓ young modern wife ఉండనే పలుకుబడి పదిమందిలోను సంపాదించాలనీ ఆశగానే వుంది. కాని .." బాధగా ఆగిపోయాడు చంద్రం!

"అయితే ఏమిట్రా నీ సందేహం? ..." అన్నాడు నాయుడు

'ఏముంది నేను ఇప్పుడే పెళ్ళి చేసుకుంటే నాకు తల్లిదండ్రులకు సంబంధం తెగిపోతుంది. ఎందరో పిల్లలతో నానాయాతనలు పడుతున్న వాళ్ళకు యీపాటి సాయంకూడా చేయలేను. అయినా పెళ్ళి కావల్సిన చెల్లెళ్ళు ముగ్గురు ఇంట్లో వుంటే పెళ్ళి చేసుకొని హాయిగా పెళ్ళాంతో తులకడానికి ఏ అన్న మనసంగీకరిస్తుందిరా?' అంటూ సూటి ప్రశ్న వేశాడు చంద్రం

నాయుడికి అస్పష్టమయింది చంద్రం బాధ. చంద్రం చెప్పేందాట్లో నిజం లేకపోలేదనిపించింది. అయితే యీ సమస్య నెలా పరిష్కరించాలో నాయుడికి అర్థం కాలేదు. సరిగ్గా అదే సమయానికి చంద్రంతండ్రి వచ్చాడు ఊరినుంచి. ఆయన కొడుకు మొండిపట్టుకు విసిగిపోయాడు. ఒంటరిగా చేతులు కాల్చుకుంటూ కొడుకు అవస్థపడుతుంటే చూడలేకపోయాడు. ఏమైనాసరే కొడుకుని ఒప్పించి వెంటనే పెళ్ళి చేసేయాలని వచ్చాడు.

తండ్రినిచూచి ఆశ్చర్యంతోపాటు ఆనందం కూడా కలిగింది చంద్రానికి. నాయుడుకూడ సంతోషించాడు సమయానికి వచ్చారని. ఆ మాటా ఆ మాటా అయ్యాక అసలు విషయం చెప్పాడు ఆయనే!

"ఒరే! ఇక నువ్వు యిలా మొండిపట్టుపట్టి లాభంలేదు. పిల్లలపెళ్ళిళ్ళు అవే అవుతాయి. ముందు నీది అయితీరాల్సిందే! ఈ ప్రక్కఊళ్ళోనే సూరయ్యగారని ఉన్నారట. వారమ్మాయిని చూసి బొమ్మని వ్రాశారు. ఈ రోజే పెళ్ళి" అన్నాడాయన.

"నాన్నా! మీరు చాలా తొందరపడుతున్నారు. కనీసం పెద్దదాని పెళ్ళయినా " అభ్యంతరం చెప్పబోయాడు చంద్రం!

"అవన్నీ నీ కనవసరం. నామాట వింటావా లేదా?" అంటూ కొంచెం గట్టిగా అడిగాడు.

"నాన్నగారు చెప్తుంటే నువ్వు కాదనకూడదురా! అలాగే ఒప్పుకుంటాడండీ!" అంటూ నాయుడు పల్కాడు.

"నాయుడూ!" అనిమాత్రం అనగలిగాడు చంద్రం!

చంద్రానిది మొదటినుంచీ అదేవరస! తండ్రి మాటకు ఎదురు చెప్పలేడు. ఆయనంటే భయమని కాదుగాని ఆయన మనస్సు నొప్పించడం యిష్టంలేక! తత్ఫలితమే! అంతకాలంవరకు తన మంకుపట్టుకాస్త తండ్రి యెదుటపడి ఒత్తిడి చేసేసరికి మంచుముద్దలా కరిగిపోయింది. అంతే! కళ్యాణ ఘడియతోసుకొచ్చిందన్నారు కొందరు. "నా మాట నిజం అవుతుంది చూడరా!" అన్నాడు నాయుడు. మిత్రుల ఆనందోత్సాహాల్లో, చంద్రం కళ్యాణి మెళ్ళో పుస్తెకట్టేశాడు. మరో రెండు నెలలకు కళ్యాణి అతని జీవిత భాగస్వామిని అయిపోయింది. తల్లిదండ్రులు దగ్గరేవుండి కాస్త అడ్డంకిర్ని యిద్దర్నీ ఏకంచేసి యింటికి వెళ్ళిపోయారు. తొలి రోజుల మోజుకో చంద్రానికి ఆనందమే కల్గిందో, ఆశ్చర్యమే కలిగిందో, ఏం కలిగిందో చెప్పలేము. కాని రోజులుమాత్రం గబగబ దొర్లిపోసాగాయి.

* * *

"ఏమండీ! అబ్బాయిదగ్గర్నుంచి ఉత్తరమన్నా వచ్చినట్టు లేదే!" అంది చంద్రంతల్లి భర్తతో ఓ నాటి సాయంత్రం!

"రాలేదే! అప్పుడే ఉత్తరం రాసి అదుగో ఇదిగో అని అయిదారు వారాలు కావస్తోంది ... ఎందుచేత రాయలేదు, ఏమో!... అన్నాడాయన!

"ఏమో! ఎప్పుడూ రాయకుండా ఉండేవాడు కాదండీ! కోడలు కులాసాగా తిరుగుతుందో లేదో! పైగా యీ నెలకూడ డబ్బు పంపలేదు. యింట్లో చాలా యిబ్బందిగా ఉంది .. అంది బాధగా ఆ తల్లి!

"అవును! మొన్న రామయ్యగారిదగ్గర తీసుకున్న చేబదులు పాతికయివ్వలేదని చాలా కష్టంగా మాట్లాడాడు .. '

"పార్వతమ్మగారి దగ్గర తీసుకున్న పది రూపాయలు పాలవాడికిచ్చి కొంత ఊరుకోబెట్టాను ... పాపం ఆవిడ పుట్టింటి కెళ్ళాలట - డబ్బుయిమ్మని కబురు పంపింది .. "

"ఈ అప్పుల మాటెలా ఉన్నా రేపే పిల్లాడికి ఫైనుతోసహా జీతం కట్టాలి .. లేకపోతే పేరు తీసేస్తారు మళ్ళా! "

"అన్నట్టు చంటిదానికి పాల డబ్బా అయి

# అంగారక గ్రహంలో కాలువలు

ఇటీవల మాస్కోలో జరిగిన అఖిల యూనియన్ ఖగోళ - భూగోళ గణిత శాస్త్రసంఘం సమావేశంలో క్రానిద్ లియుబార్‌స్కీ అంగారక గ్రహం గురించి కొత్త సమాచారాన్ని తెలియజేశారు.

ఆయన సేకరించిన సమాచారం ప్రకారం అంగారకగ్రహ ఉపరితలం భూగోళపు ఉపరితలంకంటె చదునైనదిగా వుంటుంది. అంగారక మైదానాలలో చాలా బిలాలు వున్నాయి. అయితే వాటి అంచులు చంద్రమండలం మీద బిలాల అంచులవలెగాక బాగారూపుచెడి ఒరుసుకుపోయివుంటాయి. బిలాలులేని చదునైన ప్రదేశాలు కూడా అక్కడ చాలా వున్నాయి. లోతైన బిలాలున్న ప్రాంతం తరువాత చిన్నచిన్న బిలాలున్న ప్రాంతం ఆ తరువాత అసలు ఏ బిలాలూ లేని చదునైన ప్రాంతం క్రమంగా మనకి కనిపిస్తాయి. అంగారకగ్రహం మీది పర్వతాలు మన భూగోళంమీది పర్వతాలలాగగాని చంద్రమండల పర్వతాలలాగగాని వుండవు

రోదసీ పరిశోధక నౌకలనుండితీసిన క్లోజప్ ఫొటోలు అంగారక గ్రహం మీద కనీసం రెండు పెద్దకాల్వలున్నాయని తెలియజేస్తున్నాయి. బహుశా అవి సహజంగా ఏర్పడినవేకావచ్చు. అంగారక గ్రహ వాతావరణం చాలా పల్చగా వున్నట్టు కనబడుతోంది. అందులో బొగుపులుసుగాలి పరమాణు ప్రాణవాయువు వున్నట్టు కనుగొనబడింది. నత్రజనివున్న జాడలే కనబడలేదు. ధృవశిఖరాలు తెల్లనిపొరతో కప్పబడి వున్నాయి. బహుశా ఆ పొర కార్బన్ ఆమ్ల స్ఫటికాలతో ఏర్పడి వుండవచ్చు

అంగారక వాతావరణంలో అప్పుడప్పుడు తెల్లని, నీలిమేఘాలు కనబడుతూ వుంటాయి సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞులు వాటిని చాలాసార్లు చూశారు. అంగారక గ్రహానికి చేరువగా ప్రయాణంచేసిన రోదసీ పరిశోధక నౌకలమీద అమర్చిన పరికరాలు అలాంటి రెండు చిన్న మేఘాలను "చూశాయి." మంచు స్ఫటికాలతో ఏర్పడివుండవచ్చునని భావింపబడుతోంది

ఆ సమావేశంలో లియుబార్‌స్కీ ప్రసంగ వ్యాసం. దానికి హాజరైన శాస్త్రజ్ఞులకు ఎంతో ఆసక్తిని కలుగజేసింది.

పోయింది ... ఎలాగోమరి ? .."

"రేపొక ఉత్తరం రాసి పడేస్తానుండు ...." అన్నాడాయన।

చంద్రం తండ్రి తాలూకాఫీసు గుమాస్తా। పాత కాలపు మనిషి. లౌకిక జ్ఞానం తక్కువ. ముందుచూపు లేదు. సంతానం యెక్కువ. సంపాదన తక్కువ. వెనక ఆస్తిశూన్యము. మాటలు చెప్పి రూకలు సంపాదించే తెలివిలేదు. పై పెచ్చు యితరుల మాటల్లోపడి ఒళ్ళు హూనమయేలా పని చేస్తాడు. కొడుకు చెప్పినా వినకుండా పెళ్ళి చేసేశాడు. పెళ్ళయిన తర్వాతకూడ చంద్రం నెలనెలా డబ్బు పంపుతూనే ఉన్నాడు. అప్పుడప్పుడు ఆలస్యమయినా ప్రతినెలా యింతవరకు పంపాడు కూడ. యీ మధ్య రెండునెలల నుంచీ డబ్బు పంపడం లేదు. దానికితోడు ఉత్తరంకూడ రాయలేదు. దాంతో యిక్కడ యిబ్బందులు పడింతలైనట్లు తిప్పించ సాగాయి వీళ్ళకు. మాటలా। ఈరోజుల్లో- ఏదిమంది పిల్లలతో సంసారం - అందుకే భార్యభర్తల ఆవేదన ...

* * *

"కళ్యాణీ।...కళ్యాణి।..."

"అబ్బబ్బ।...వస్తున్నా। ఏమిటా అరుపులు ?"

"ఎన్నిసార్లరిచినా రావేం ? ఎక్కడి కెళ్ళావు పెత్తనానికి ?..."

"ఎక్కడి కెళతాను ఏల్లోకి? ప్రక్క వాటాలోకి వెళ్ళాను. అయినా షష్టేసు పడియలూ ఒక్కత్తెనూ యీ కొంపలో కూర్చుని ఏడవనా ? నావల్ల కాదు బాబోయ్। అందుకే నాకు తోడుగనూ మా చెల్లెల్ని తీసికొస్తానన్నాను .."

"ఇక్కడికి ఇద్దరం వుంటే ఖర్చు చాలటం లేదు...ఇంకా మీ చెల్లెలు కూడానా ?..."

"అవునుమరి। మా చెల్లెల్ని తీసికొస్తే బరువు కాదూ। మాకు పెట్టడమంటే అంతకష్టమా। .. అయినకాడికి వందలకు వందలు అయ్యకి అమ్మకి మనియార్డర్లు పంపుతూంటే ఖర్చు తగ్గుతూందేం?"

"కళ్యాణీ। నోర్ముయ్।...ఏమిటావాగుడు ?"

"అవును। ఇంతకాలం నోరుమూసు క్కూర్చో బట్టే కట్టుకుందుకు ఒక్క చీరముక్కైనా లేక పోయింది. కట్టుకున్న పెళ్ళానికి కట్ట బట్టేనా పెట్ట లేనప్పుడు పెళ్ళెందుకు చేసుకోవడం ?..."

'అబ్బబ్బ। ఊరుకోవే। కొంప కొచ్చేసరికి ఏదో ఒక గొల।"

"అవును। ఆలికి అన్నం పెట్టడంకూడ ఊరికి వుపకారమే మరి। పోనీ। మీకంత కష్టంగా వుంటే మా పుట్టింటికి నేను పోతాను. మీకు ఖర్చూ తగ్గుతుంది। బాధా తగ్గుతుంది .." అంది ఏడుస్తూ.

"అబ్బబ్బ। ... ఇక ఊరుకుంటావా ? ..." బ్రతిమాలాడు చంద్రం.

ఈ గందరగోళంలోనే పోస్టు బంట్రోతు వచ్చి ఉత్తరం యిచ్చి వెళ్ళాడు ... ఆత్రంగా చంద్రం దగ్గర కెళ్ళింది కళ్యాణి।

"మా నాన్న రాశాడా ? .." అంది కళ్యాణి।

"కాదు మానాన్న" శాంతిగా చెప్పాడు చంద్రం.

"ఏమనో ।? యింకా డబ్బు పంపలేదనేనా ?" ఎత్తిపొడుస్తూ పల్కింది కళ్యాణి.

"అవును। ఇంట్లో చాలా యిబ్బందిగా ఉందిట. అందుకని-"

"అందుకని యివతల అబ్బాయి, పెళ్ళాము అడుక్కుతినైనా డబ్బుసంపాదించి పంపాలంటారు అంతేగా। —" ఉక్రోషంగా అంది।

"కళ్యాణీ। కొంచెం నెమ్మదిగా మాట్లాడతావా।"

"అవును। నిజాలు చెప్పేప్పుడు కొంచెంనెమ్మదిగానే మాట్లాడాలి. ఏమయినా సరే। ఈ నెల నాకు రెండుచీరలు కొనాల్సిందే। లేకపోతే నే బతికేది లేదు."

"అలాగే। కొంటానులే।"

"ఆ। .. ఇలాటికబుర్లు ఎన్నినెలలనుంచి చెప్పటంలేదు. ముందు జీతంలో ఏం మిగిలిందో చూడనియ్యండి ।...'

"కళ్యాణీ। నీ ప్రవర్తనేం బాగుండలేదు"

"అవును। తన హక్కులకోసం పోరాడే వ్యక్తియొక్క ప్రవర్తన యెప్పుడూ బాగుండదు. నా చీరలకోసం, నా తిండికోసం. నన్ను పోషిస్తానని ప్రతిజ్ఞచేసి ప్రమాణంచేసిన భర్తని డబ్బు అడగటం తప్పా। నా భర్తదగ్గిరించి అందుకు డబ్బు తీసుకోవడం తప్పా ।..."

"అదికాదు కళ్యాణీ। కొంచెం వెనకాముందూ ఆలోచించుకోవాలి।"

"వెనక ఆలోచించబట్టే యింతకాలం ఆగాను.. ఇదిగో మీదగరున్న యాభై రూపాయల్లో రెండు చీరలకు నలభై రూపాయలు పోను పది రూపాయలు..."

"ఆ నలభై కూడ యిలా యిద్దూ ... యింటికి పంపుతాను ... నా మాటవిని యివ్వవూ ।..." బ్రతిమాలాడు చంద్రం।

"ఇవ్వను ..." అంటూ గిరుక్కున వెనక్కి

(మిగతా 48 వ పేజీలో)

# యన్. జీ. ఓ.

చిక్కులలో చింతలలో
చిక్కుకొంటివా ?
చిన్నవయసులోనే
నీకిన్ని బాధలా ?

దరహాసం పూసెప్పుడు
తలపెట్టవురా !
చిరునవ్వులు అప్పుడేను
కరువయ్యెనురా ?

నిన్ను జూసి నా హృదయం
నిట్టూర్పులు విడచును
ఏమేమో ప్రశ్నించని
యెదయు కోరును

ఏమిటి నీ చదువుసంధ్య
ఏమిటి భాయీ ?
ఏమిటి నీ ఉద్యోగం
ఏమిటి భాయీ ?

ఆరోహారంతోనే
చదు వాపేసావా ?
రాష్ట్రోద్యోగిగ రోజూ
కష్టిస్తావా ?

నిజం చెప్ప నీ జీతం
నీకు చాలదా ?
సంసారం సాగించుటె
చాలా బెడదా ?

ఆ సి అంటు ఏమాత్రం
అసలేలేదా ?
అప్పులేని నెలయంటూ
అసలు వుండదా ?

కష్టాలే లేనిరోజు
కనబడలేదా ?
అభీష్టములు తీరురోజు
అసలే రాదా ?

పెద్దవాడి చదువే ఒక
పెద్దసమస్యా ?
పిల్లదాని పెళ్ళిచేయు
టిల్లు కట్టుటా ?

తప్పు ఎంత చిన్నదైన
దండన కలదా ?
ఎంత గొప్పపనిచేసిన
మెప్పువుండదా ?

ఆఫీసరు కాలయముని
మరపిస్తాడా ?
ఆఫీసును నరకంగా
మారుస్తాడా ?

సర్వస్వం యింకేలను
చాలు చాలులే !
యన్. జీ ఓ. నీ బాధలు
వెనవేలులే ! !

దేవరకొండ దుర్గాప్రసాద్

# నాటకంలో ముందుతెర

(34 వ పేజీ తరువాయి)

సిద్ధంగా తనను తాను తయారు చేసుకుంటాడు. అందుకే ముందు తెర తొలగించి, ప్రేక్షకుల్ని నాటక కథలో ప్రవేశపెడుతున్నాడన్నమాట. తర్వాత ప్రేక్షకుడు పాత్రలతో పరిచయం చేసుకుంటూ కథలోనూ, తాదాత్మ్యంలోనూ, రక్తిలోనూ ప్రవేశిస్తాడు నాటకంలో ఆ ఎన లేకపోతే - ఎప్పటికీ కథకు ఒక విమర్శకుడుగా - రంగద్రష్టగానే ఎవిగా తిరిగిపోతాడు. రక్తిగట్టే నాటకంలో తనే పాత్రలతో తాదాత్మ్యం చెందుతాడు గనుక - పాత్రలే తనై కష్టసుఖాలు అనుభవిస్తాడు గనుక, పాత్రల్నీ ప్రేక్షకులనూ వేరు చేసేది ముందుతెర.

నాటక నిర్మాత తలచుకున్నప్పుడు ప్రేక్షకుల్ని-పాత్రల్ని కలపటానికీ - వేరు చేయటానికీ ఉపయోగించే సాధనం ముందు తెర.

ముందు తెరతీయగానే రసాస్వాదనకు సిద్ధపడే ప్రేక్షకుడు - తెర వెయ్యగానే రసాస్వాదన తెగిపోయి - మళ్ళీ అన్యమనస్కుడౌతాడు. మళ్ళీ రసాస్వాదన ఆరంభం కావటానికి కొంతకాలం పడుతుంది ఇది అభిలషణీయంగాదు. ఒకసారి రక్తి ఆరంభమయిన తర్వాత యిట్లా రక్తి భంగానికి ప్రేక్షకుడు గూడా ఒప్పుకోడు. ప్రదర్శకులు యిది గమనించి ఎంతత్వరగా తర్వాత రంగం ఆరంభిస్తే అంత మంచిది. రచయిత ఎంత తక్కువ ముందు తెరకు పనికి కల్పిస్తే అంత మంచిది సినిమాలలో లాగ రంగం తర్వాత రంగం మార్చుకుంటూ కథనెంత త్వరగా నడప కలిగితే అంత మంచిది.

సుదీర్ఘమైన రంగాలూ, తక్కువ రంగస్థలం మార్పులతో వ్రాస్తూవుండటం దీనికొరకే. ఈ విధమైన ప్రదర్శనయోగ్యత వున్న నాటకాలలో ముందు తెర వెయ్యాల్సిన అవసరం కేవలం జరిగిన కాలాన్ని సూచించటానికే -

కొద్ది గంటల వ్యవధి గడిచినదని చెప్పటానికి చాతుర్యంగల రచయిత ముందుతెర ఉపయోగించడు. రంగస్థలం మీద 10 ని॥ల కాలం 10 గంటలుగా కనిపించేట్టు చేయవచ్చు.

కాని- కొన్ని రోజులు నెలలూ జరిగాయని చెప్పటానికి ముందు తెర అవసరం.

నాటక ప్రదర్శనల్లో అనుభవంగడించిన నిర్మాత ముందు తెరను మరింత తెలివిగా ఉపయోగించవచ్చు. రంగాంతంలో సన్నివేశాన్ని బట్టి తెర దీనంగా- తొందరగా - ఆతృతగా - నవరసాలతోనూ ప్రవరిస్తూ ముందు తెర జారవచ్చు. చాలాసార్లు "తెర" ప్రదర్శించిన ఈ రసప్రకటనకే ప్రేక్షకులు చప్పట్లు కొడతారు. సరియైన కాలానికి తెర పడటంలోనే నాటకం విజయవంతమౌతుంది లేదా పడక ఎంత రసభంగమైనా కావచ్చు కనుక ముందు తెర చక్కగా కట్టుకోవటం ప్రదర్శకుల ప్రథమ కర్తవ్యం. అది ఏ విధమైన యిబ్బందీ పెట్టకుండా, చెప్పినమాట వినటం చాలా ముఖ్యం. దాన్ని "లాగే కుర్రవాడు" కూడా నాటకంలో లాగా- ప్రాంప్టర్‌లాగా నాటకంతో పరిచయం కలిగి- రిహార్సల్స్ పొందినవాడై వుండాలి. ముందుతెర తాళ్ళలోగాని- తీగలోగాని ఏమాత్రం లోపం వుండగూడదు. ప్రదర్శన SET,- వేషధారణమీద ఎంత శ్రద్ధ చూపుతామో అంతకన్నా ఎక్కువ శ్రద్ధ దీనిమీద ప్రతివారూ చూపాలి.

ముందు తెర నడిచే పద్ధతి నాటకాన్ని ఉజ్వలింప చేయగలదు. అందరు సాధించిన దాన్ని నాశనం చేయగలదు. ★

# స్వయంకృతం

( 8 వ పేజీ తరువాయి)

తిరిగి యింట్లోకి పోబోతున్న కళ్యాణి కాళ్ళు రక్కున ఆగి పోయాయి అనుకోకుండ అక్కడ సాక్షాత్కరించిన మామగార్ని చూసి ! కొయ్యబారి పోయింది! చంద్రం కంగారు పడ్డాడు ...

"నాన్నా ! మీరా ! ఎప్పుడొచ్చారు ? కళ్యాణీ ! నీళ్ళు పట్రా ! కాళ్ళు కడుక్కోటానికి ! .."ఖంగారుగా పలికాడు చంద్రం !

'అక్కరేదు నాయనా ! యింతక్రితమే బస్సు దిగాను . అమ్మాయి చెప్పిందాంట్లో ఏమీ తప్పు లేదు .." అన్నాడా తండ్రి !

"నాన్నా ! మీరవన్నీ విన్నారా ? .." చంద్రం బాధతో అడిగాడు.

"అవున్నాయనా ! మరేం బాధపడకు. నీ ధర్మం నీవు చేస్తున్నావు అంతే చాలు ! వస్తా..." అంటూ పిలుస్తున్నా ఆగకుండా వెళ్ళిపోయాడు ఆ వృద్ధుడు.

"నాన్నా ! నాన్నా! .. అంటూ పిలిచాడేగాని ఆ సమయంలో ఆయనకు బస్సుండదు అనే విషయంగూడా మనస్సులో తోచక మతిపోయి కూలబడ్డాడు చంద్రం. తర్వాత ఓ గంటకు వెళ్ళిచూస్తే బస్సుస్టాపుదగ్గర తండ్రిలేడు. ఆ రాత్రి చంద్రం భోరున ఏడ్చేశాడు చంటిపిల్లవాడిలా.

* * *

"ఏమండీ! అబ్బాయి, కోడలు కులాసా ?... ఏమన్నారు ?... డబ్బు సర్దుబాటు చేశాడా ?..." ఆత్రంగా ప్రశ్నించిందా తల్లి !

"ఏమంటాడు ? అబ్బాయి త్రిశంకు స్వర్గం అనుభవిస్తున్నాడు. అటు అమ్మాయిని కాదనలేక యిటు మనల్ని కాదనలేక అడకత్తెరలో పోకలా నలిగినలిగి పోతున్నాడు. వెర్రిదానా ! అబ్బాయి పరాధీన అయిపోయాడు. వాడ్నలా చేసింది ఎవరూ? మనమే! ఇదంతా మన స్వయంకృతమే!" అంటూ అదోరకమైన వేదాంత ధోరణికొ వెర్రి చూపుచూస్తూ పల్కాడు ఆయన !

ఆడపిల్లలు పరాధీనలవటం విన్నాంగాని అబ్బాయి పరాధీన మయిపోయాడంటారేమిటీ మన లాయన యీయనకు మతిగాని పోలేదుకదా అనుకుంటూ తెల్లబోయిందా యిల్లాలు. ★

## స్వీకారం

**వేయిదోవని తలుపు**
తుమ్మల జానకీరాణి
వెల రు. 4-00

* * *

**మొగలి పొదలు**
గంటి వెంకటరమణ
వెల రు. 5-00
పైరెండు నవలలకు
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్డు - విజయవాడ 2.

* * *

**రాజసోదరి**
టి. బి. యం. అయ్యవారు
వెల రు 4-00
ప్రతులకు. శ్రీ లక్ష్మీ జ్యోతి పబ్లికేషన్స్
కాశేశ్వరరావు రోడ్ - విజయవాడ -2

* * *

**ఎందరో భక్తులు**
(నవల)
రావి శ్రీమన్నారాయణ
వెల రు. 5-00
ప్రతులకు
ప్రతాప్ పబ్లికేషన్స్
మాచవరం - విజయవాడ-4.

* * *

**ఆంజనేయ రామాయణము**
(బాల, అయోధ్య అరణ్య, కిష్కింధ, సుందర యుద్ధకాండలు) సంపుటాలు
రచన : ధర్మవరపు సీతారామాంజనేయులు
ప్రచురణ డి వి యస్ పబ్లికేషన్సు
కారంచేడు (P O.) వయా చీరాల
గుంటూరు (జిల్లా)
వెల ఒక సంపుటి రు. 3/-

* * *

Edited, Printed and Published by Maddukuri Chandrasekhara Rao, at Swatantra Art Printers, Vijayawada-4